MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
GHMC hmda Growing Global TS-bPASS
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 3-05-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# చంపల్లి కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ ను ప్రారంభించిన : తుమ్మల

- సహకార శాఖ బ్యాంక్ దినదిన ప్రవర్తమానమై వెలుగొందాలి...
- కొంగర భాస్కరరావు ఆశయాన్ని నిలబెట్టారు

భూదాన్ పోచంపల్లి, మే 02(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని తడక రమేష్ ఆధ్వర్యంలో కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ ను భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ,యాదాద్రి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ హనుమంతరావు లతో కలిసి రాష్ట్ర వ్యవసాయం, మార్కెటింగ్ కోపరేటివ్ హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ...కేవలం వెయ్యి మందితో ఖాతాలను 6.50 లక్షలతో ప్రారంభించిన సహకార బ్యాంకు నేడు 400 కోట్ల తో లక్ష మంది ఖాతాలతో వెలసిల్లటం ఐక్యతకు, అంకిత భావానికి నిదర్శనమన్నారు. చిత్తశుద్ధి ఉంటే ఏదైనా సాధించవచ్చు అని నిరూపించారు అన్నారు. కొంగర భాస్కరరావు ఆశయాన్ని నిలబెట్టారు అన్నారు.దభూదాన్ ఉద్యమానికి పేరుందిన పోచంపల్లి ప్రాంతంలో ధాన్యం కూడా ఎక్కువగా పండుతుందన్నారు. చేనేత రంగాలను ప్రోత్సహించేందుకు 290 కోట్లు పొదుపు పథకం ద్వారా విడుదల చేయడం జరిగిందని 75 వేల నుండి 1.50 లక్షల వరకు రుణం పొందే అవకాశం ఉందన్నారు. చేనేత వస్త్రాలు డూప్లికేట్ రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు విద్యాశాఖ మహిళా శిశు సంక్షేమ శాఖల ద్వారా యూనిఫామ్స్ మెటీరియల్స్ కొనుగోలు చేయిస్తామన్నారు.

మిగతా 2లో



# పలు చోట్ల ఆబ్కారీ దాడులు

## 3.278కిలోల గంజాయి స్వాధీనం

గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను ఆబ్కారీ ఎస్టీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి 3.278 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే-ధూల్‌పేటకు చెందిన సంజయ్ సింగ్ పురాణపూల్ ప్రాంతం జియాగూడ ప్రాంతాల్లో ద్విచక్రవాహనంపై తిరుగుతూ గంజాయి తరలిస్తున్నాడు. సమాచారం అందుకున్న ఎస్టీఎఫ్ పోలీసులు శుక్రవారం నిందితుడిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని, అతడి వద్ద నుంచి 2.078కిలో గంజాయితో పాటు ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. %అంతేకాకుండా ఠాకూర్ అశిష్ సింగ్ , లక్ష్మణ్ సింగ్ , నీరజ్ రాయ్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్టీఎఫ్ ఈఎస్ అంజిరెడ్డి తెలిపారు. మూసాపేట్ జేపీ, భరత్ నగర్ ప్రాంతాల్లో ఎస్టీఎఫ్‌డీ టీం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఈస్ట్ గోదావరి జిల్లాకు చెందిన కొంపల్లి యశ్వంత్‌సాయి షణ్ముఖ వద్ద 1.20 కేజీల గంజాయితో పాటు ద్విచక్రవాహనం, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ జ్యోతి తెలిపారు.

# నష్టపోయిన ప్రతి గింజకు నష్టపరిహారం..!

- ప్రకృతి వైపరీత్యాలకు దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం ఇస్తాం
- షాద్ నగర్ ఎమ్మెల్యే “వీర్లపల్లి శంకర్”
- హుటాహుటిన వడగండ్లకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే
- ఫరూక్ నగర్ మండలంలో దెబ్బతిన్న పంటల సందర్శన
- నష్టపోయిన రైతుల జాబితాను సిద్ధం చేయాలని వ్యవసాయ అధికారులకు ఎమ్మెల్యే శంకర్ ఆదేశాలు
- చిల్కమర్రిలో రైతులు బరిగేల యాదయ్య, వెంకట్ రెడ్డిలను పరామర్శించిన ఎమ్మెల్యే

**నందిగామ, (క్రైమ్ మిర్రర్):** అకాల వర్షంతో నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. రాత్రి కురిసిన అకాల వడగండ్ల వర్షానికి ఫరూక్ నగర్ మండలంలోని అనేక గ్రామాల్లో వరి పంటలు దెబ్బతిన్నాయి. ఈ సమాచారాన్ని తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హుటాహుటిన శుక్రవారం ఉదయమే నష్టపోయిన పంటలను పరిశీలించారు.రూఖ్ నగర్ మండలం చిల్కమరి గ్రామంలో గత రాత్రి వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న వరి పంటలను అధికారులతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా చిలకమర్రిలో రైతులు



మిగతా 2లో



# నగరంలో మరో ఆటమ్న్ సెలూన్ అందుబాటులోకి

**ఆటమ్న్ సెలూన్ 6వ బ్రాంచ్ ను ప్రారంభించిన అందాలు నటి డింపుల్ హయాతి...**

**హ్యాపీనెస్ మోస్ట్ బ్యూటిఫుల్...డింపుల్ హయాతి...**

**బంజారాహిల్స్, (క్రైమ్ మిర్రర్):** హెయిర్ బ్యూటీ మరియు నెయిల్ సర్వీసులతో కస్టమర్లను ఆకట్టుకుంటున్న ఆటమ్న్ సెలూన్, మరో కొత్త సెలూన్ ని నటి డింపుల్ హయాతి మరియు బిసినెస్ హెడ్, కో ఫౌందర్ శ్రీధర్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం నటి డింపుల్ హయాతి మాట్లాడుతూ ఆటమ్న్ సెలూన్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా గా ఉందని అన్నారు. ఆటమ్న్ సెలూన్ బిసినెస్ హెడ్ మరియు కో ఫౌండర్ శ్రీధర్ బాబు మాట్లాడుతూ మేము హెయిర్ బ్యూటీ, బ్రైడల్ మరియు నెయిల్ ఆర్ట్ వంటి విభిన్న సేవలను ఎక్సపర్ట్ల సహాయంతో అందిస్తున్నాము. కస్టమర్లకు అందుబాటులో ఉండే విధంగా ధరలను అనుకూలంగా ఉంచి, మంచి క్వాలిటీ సేవలను అందించడం మా లక్ష్యం" అని కొత్త సెలూన్ రంగంలోకి వచ్చే వారి మేము ఫ్రాంచైజ్ అవకాశం కలిపిస్తున్నాం అని తెలిపారు.

**భువనగిరి ఎంపీని కలిసిన కాంగ్రెస్ నేత మాణిక్యం**

**చేవెళ్ల (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని శుక్రవారం చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు తలారం మాణిక్యం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎంపీని శాలువాతో తో సన్మానించారు.

# కిల్ బట్టర్ బేక్ బ్యాటర్ బేకరీని ప్రారంభించిన గొట్టిముక్కల వెంకటేశ్వరరావు

**కూకట్ పల్లి, (క్రైమ్ మిర్రర్):** కూకట్ పల్లి వెంకట్రావునగర్ లో శ్వేతాసుధీర్ వెలుగోటి నూతనంగా ఏర్పాటు చేసిన కిల్ బట్టర్ బేక్ బ్యాటర్ బేకరీని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గొట్టిముక్కల వెంకటేశ్వర రావు మాట్లాడుతూ నేటి యువత ప్రభుత్వంపై ఆధారపడకుండా స్వయం ఉపాధిని పెంపొందించుకోవడం ద్వారా అభివృద్ధి చెందవచ్చని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతకు రాజీవ్ యువ వికాసం లాంటి స్కీమ్స్ ని ప్రవేశపెట్టిందని దానిని సద్వినియోగపరుచుకోవాలని అన్నారు. ఈ బేకరీని ఏర్పాటు చేసిన శ్వేతాసుధీర్ వెలుగోటి ని అభినందించారు.



# సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు

**చేవెళ్ల మే (క్రైమ్ మిర్రర్):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి లక్ష్మి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అల్లి దేవేందర్ మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా మే డేను కార్మికులు జరుపుకుంటున్నారని మేడే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక చట్టాలపై విధానాలపై పోరాటాలు చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మన దేశంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికులను బానిసత్వంలోకి నెట్టేలా చేస్తున్నారని మండిపడ్డారు. మే డే పోరాటం 8 గంటల పని దినాల కోసం జరిగిన పోరాటం అని కానీ నేటి మన పాలకులు 8 గంటల పని విధానాన్ని తీసివేసి 12 గంటలకు పొడిగించాలని చూస్తున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు అనుకూలంగా అనేక కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకొస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో కార్మిక వర్గం కార్మిక వ్యతిరేక చట్టాలపై అనేక పోరాటాలు సమరశీల ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు స్వప్న, ట్రాన్స్పోర్ట్ యూనియన్ మండల ఉపాధ్యక్షులు యాలల ప్రభాకర్ రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ యూనియన్ నాయకులు దస్తగిరి, ఎల్లయ్య, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు నర్సింలు మల్లయ్య అంగన్వాడీ టీచర్లు, మున్సిపల్ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు ట్రాన్స్పోర్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల హక్కులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

**కూకట్ పల్లి, (క్రైమ్ మిర్రర్):** ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్ ఆధ్వర్యంలో బాలాజీనగర్ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం పారిశుద్ధ కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. కార్మికులను ఆత్మీయంగా పలకరించి వారిని శాలువాతో ఘనంగా సన్మానించి, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అని పలు నినాదాలు చేసారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఈ కార్మిక దినోత్సవ ఆవిర్భావం ఏ ఒక్క దేశం, సంఘటనకో పరిమితం కాదు, శ్రమ దోపిడీని నిరసిస్తూ యావత్ ప్రపంచ కార్మికుల్లో స్ఫూర్తిని రగిలిస్తూ వేసిన ముందడుగే ' మేడే ' అని అన్నారు. జిహెచ్ఎంసి కార్మికుల శ్రమ చాల గొప్పదని, ఉదయం లేచి రోడ్లు ఊడవడం లాంటి అనేక పనుల్లో శ్రామికుల శ్రమను గుర్తించాలన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, వారికి సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత. శ్రమకి తగిన గౌరవం లభించాలి, వృత్తి లక్ష్యాల్లో కార్మికుల పాత్ర ఎనలేనిది అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వర్గానికి తగిన ప్రాధాన్యం ఇస్తుందని వారి సమస్యలకు అండగా ఉంటామని పేర్కొన్నారు. కార్మికులు దేశ నిర్మాణంలో మేలిమి కఠిన శ్రమతో తమ వంతు పాత్రను నిబద్ధతతో పోషిస్తున్నారు. అయితే, ఈ రోజుల్లో వారు ఎదుర్కొంటున్న సమస్యలను తగిన వేతనాలు, భద్రత, న్యాయమైన ఉద్యోగ ప్రమాణాలు ఇవ్వడం మా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలుస్తుంది. కార్మికుల హక్కులు కాపాడేందుకు ప్రతి స్థాయిలో పోరాడతాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు నాగరాజు, యూత్ నాయకులు జహంగీర్, సీనియర్ మహిళా నాయకురాళ్లు స్వరూప గౌడ్, బండి సుధ, ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాంత్ ముదిరాజ్, పవన్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



# చెరువుల సుందరీకరణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటా



**కూకట్ పల్లి, (క్రైమ్ మిర్రర్):** చెరువుల చెరువుల సమీపంలో ఉన్న పేద ప్రజలకు న్యాయం చేపట్టాలని హైడ్రా అధికారులతో ఏకూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో శు క్రవారం సమావేశమయ్యారు. అనంతరం నల్లచెరువు వద్ద అధికారులతో చెరువును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు, పట్టాదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వారికి తగిన న్యాయం చేస్తూ టీడీఆర్ విషయంలో గానీ సరిహద్దుల విషయంలో కానీ ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. నిరుపేదలకు ఎవరికి ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టాలని తెలిపారు. చెరువులు సుందరీకరణకు తాను ఎప్పుడూ కట్టుబడి ఉంటానని, చెరువులు బాగుంటేనే ఊరు బాగుంటుందని, భూగర్భ జలాలు పుష్కలంగా ఉంటే మానవాళి మనుగడ సుభిక్షంగా ఉంటుందని గుర్తు చేశారు.



# నూతన వస్త్రధారణ కార్యక్రమంలో ఆందోల్ మాజీ ఎమ్మెల్యే

**(క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రమైన రాయికోడ్ : లోని శ్రీ వీరభద్రేశ్వర ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రోజున బిఆర్ఎస్ యువ నాయకులు మొట్లకుంట సంగమేశ్వర్ గారి పిల్లల నూతన వస్త్రధారణ కార్యక్రమంలో అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పాల్గొని వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చేవెళ్ల విఠల్, ప్రధాన కార్యదర్శి శంకర్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సంగమేశ్ పటేల్, వరం మాజీ వైస్ ప్రెసిడెంట్ తుకారం, విట్టల్ రావు కుల్కర్ణి మరియు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి లో కూరుకుపోయిన 11 KV, 3 Ph విద్యుత్ స్థంభాలు

- వ్రేళాడుతున్న కరెంట్ తీగలు, ప్రమాదకరంగా మారనున్నాయా...?
- విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమా...? లేక మట్టి నిర్వాహకులతో కుమ్మక్కా..

**పెద్దపల్లి జిల్లా క్రైమ్.మిర్రర్ న్యూస్:** పెద్దపల్లి మండలం రంగాపూర్ రెవెన్యూ శివారులోని (%ూ ర్ఠ్వ ఝుతీవప్త్రశీబంఱఅస్త్ర +శీసశీషఱం% కు ఎదురుగా) పెద్దపల్లి - మంథని ప్రధాన రహదారి ప్రక్కన 11 %ఖుం, 3 ూష్ట్ర ×తీశీఅ ఖఅస జవఎవత్% విద్యుత్ స్థంభాలు మట్టి లో కూరుకుపోయి, కరెంట్ తీగలు వ్రేళాడుతూ ప్రమాదకరంగా ఉన్న దృశ్యం కనబడుతోంది. అయితే ఇక్కడ గత కొన్ని రోజులుగా కొంత మంది ఇటుక బట్టీ యజమానులు చెరువు మట్టిని స్టాక్ చేసుకుంటున్నారు. ఈ 11 %ఖుం, 3 ూష్ట్ర% విద్యుత్ లైన్ తీగలు క్రిందకు వ్రేళాడటంతో ఓ కర్ర సహాయంతో సపోర్ట్ గా పెట్టారు. మట్టి పై నిలుచున్న వ్యక్తి చేతులు చాచితే విద్యుత్ లైన్ తీగలు త్రాకే విధంగా ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ 11 %ఖుం, 3 ూష్ట్ర% విద్యుత్ స్థంభాలు గల లైన్ వెంట విద్యుత్ ప్రసరిస్తోందా....? లేక ప్రసరించడం లేదా...? వివరాలు తెలియాల్సి ఉంది. ఒక కరెంట్ వినియోగదారుడు ఒక నెల బిల్లు చెల్లించకపోతేనే, నానా హంగామా చేసి, కరెంట్ కట్ చేసే విద్యుత్ శాఖ అధికారులకు మట్టి లో 11 %ఖుం, 3 ూష్ట్ర% విద్యుత్ స్థంభాలు కూరుకుపోయి ప్రమాదకరంగా మారిన దృశ్యం కనబడటం లేదా...? లేక విద్యుత్ శాఖ అధికారుల ఆమోదంతోనే 11 %ఖుం, 3 ూష్ట్ర% విద్యుత్ స్థంభాలు మట్టిలో కూరుకుపోయే విధంగా, ప్రమాదకరంగా మారే విధంగా, ఇటుక బట్టీ యజమాని చెరువు మట్టిని స్టాక్ చేసుకుంటున్నాడా....? అనే పలు అనుమానాలు లేకపోలేదు. సంబంధిత %ూజు% ని వివరణ కోరగా తమ దృష్టికి రాలేదని, ప్రతి రోజూ తాము విద్యుత్ లైన్



వెంబడి తిరగం అని, లైన్ పై %ూతీశీఎశ్రీవఎ% ఉండి తమ దృష్టి కి తీసుకు వస్తే%ఖ% మాత్రమే చర్య తీసుకుంటామని, నిర్లక్ష్యంగా సమాధానం చేప్పడం గమనార్హం. అయితే సమస్యను విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువస్తేనే గాని, ప్రమాదం జరిగితేనే గాని విద్యుత్ అధికారులు స్పందిస్తారు గాని, లేకపోతే స్పందించరా....? ఒక వేళా ఏదైనా అనుకోని సంఘటన జరిగితే, ప్రమాదానికి ఎవరు బాధ్యులు....? ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత చేపట్టే చర్యల కంటే, ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు ఎందుకు చేపట్టడం లేదు అన్న పలు విమర్శలు ప్రజల నుండి వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఏవైనా చర్యలు చేపడుతారో...? లేదో...? వేచి చూడాల్సిందే.... !

# రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా గౌర బీరప్ప

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ ఎల్ డి) పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గా, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన గౌర బీరప్ప నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నాపై నమ్మకంతో నన్ను నియమించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో స్కాలర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా విశ్వవిద్యాలయాల సమస్యల పైన అనేక రకాల పోరాటాలు చేశానని తెలిపారు. అంతేకాకుండా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశానని అన్నారు. చాలా సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ విధేయుడిగా ఉన్నానని, కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఆహ్వానం మేరకు గత గ్రాడ్యుయేట్ ఎన్నికలలో కోఆర్డినేటర్ గా ఉండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం కృషి చేశానని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలోని పెద్దలు



పట్టించుకోకపోవడం, ప్రాధాన్యతను ఇవ్వకపోవడంతో కాంగ్రెస్ పార్టీని విడాల్సి వచ్చిందని అన్నారు. రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ ఆహ్వానం మేరకు ఆర్ ఎల్ డి పార్టీలో చేరానని తెలిపారు. తనను గుర్తించి తనకు రాష్ట్ర అధికార ప్రతినిధి గా, జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ.. జిల్లాలోని అన్ని మండలాలలో, గ్రామాలలో కమిటీలను ఏర్పాటుచేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

# అక్రమంగా నిలువ చేసిన ఇసుక- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి తరలింపు

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని తాళ్ళసింగారం కు చెందిన ఉగ్గిడి వెంకన్న తన పొలంలో అక్రమంగా నిలువజేసిన 50 ట్రిప్పుల ఇసుకను సీజు చేసి బక్క హేమ్లా తండాలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు తరలించినట్లు తాహాసిల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. పాలేరు వాగు పక్కన ఉన్నటువంటి 10 మంది వ్యవసాయ రైతుల భూమిలో అక్రమంగా నిల్వ చేసిన సుమారు 300 ట్రిప్పుల ట్రాక్టర్ల ఇసుకను గుర్తించి సీజ్ చేసి పంచాయతీ కార్యదర్శి అందించామని తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సీజ్ చేసిన ఇసుకను జిల్లా కలెక్టర్ ఆదేశముల ప్రకారం ప్రభుత్వ అవసరాలకు ఉపయోగిస్తామని, ఇసుక



అవసరమైన వారు మన ఇసుక వాహనం ద్వారానే అనుమతి పొందాలని, అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## కశ్మీర్‌లో దాడికి పాల్పడిన వారిని శిక్షించాలి




**క్రైమ్ మిర్రర్,మంగపేట:** జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్‌లో పర్యాటకుల పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని రాజుపేట జామియా మసీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి. ఇషాక్ డిమాండ్ చేశారు. పర్యాటకులపై ఉగ్రమూకల దాడిని ఖండిస్తూ శుక్రవారం జామియా మసీద్ కమిటీ అధ్యక్షుడు ఇషాక్ ఆధ్వర్యంలో ముస్లింలు నిరసన ర్యాలీ చేపట్టి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఇషాక్ మాట్లాడుతూ జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రమూకలు పర్యాటకులపై దాడులకు తెగబడడం దుర్మార్గమన్నారు. ఉగ్రదాడిని ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. ఉగ్రమూకల దాడి అత్యంత హేయమైన చర్య అని దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## ఇసుక క్వారీ ఏర్పాటుకు కలెక్టర్ సహకరించాలి



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మండలంలోని రమణక్కపేట టూ గొల్లగూడెం ఇసుక క్వారీ ఏర్పాటుకు పెసా గ్రామ సభ నిర్వహించి ఇసుక క్వారీ ఏర్పాటుకు కలెక్టర్ సహకరించాలని రమణక్కపేట ఆదివాసి గిరిజన సొసైటీ సభ్యులు,గ్రామస్తులు శుక్రవారం పత్రిక ప్రకటన ధ్వారా కలెక్టర్ ను కోరారు. గత మార్చి నెలలో జరగాల్సిన గ్రామ సభను ఎంపీడీవో వాయిదా వేసి ఇప్పటికి నిర్వహించక పోవడం వెనుక ఆంతర్యం ఏమిటని గ్రామ ప్రజలు ప్రశ్నించారు. ఈ విషయం పై పలు మార్లు ఆదివాసి గిరిజన సొసైటీ సభ్యులు, గ్రామస్తుల కలెక్టర్ ని కలిసిన కనీస స్పందన లేకుండా పొంతన లేని సమాధానం చెపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా కలెక్టర్ స్పందించి గ్రామ సభ నిర్వహించి ఇసుక క్వారీ ఏర్పాటు చేసి గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజల ఆర్థిక ఎదుగుదలకు కలెక్టర్ సహకరించాలని కోరారు. లేని యెడల కోర్టును ఆశ్రయించి కలెక్టర్ పై కంటెంట్ ఆఫ్ కోర్టు ఆర్డర్ ను ఇప్పించడానికి వెనకాడమని సోసైటీ సభ్యులు,గ్రామ ప్రజలు తెలిపారు.ం

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్)** ఆరు నెలలు నిండిన పిల్లలకు అంగన్వాడి ద్వారా అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి గంగరాజు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల అంగన్వాడీ కేంద్రం 1లో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు నెలలు నిండిన పిల్లలకు తల్లిపాలతో పాటు బాలామృతం ఇవ్వాలని, పోషకాహారం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం పొందుతారని తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో ఏఎన్ఎం సరస్వతి రజిని అంగన్వాడి టీచర్ అన్నపూర్ణ, బత్తుల రేణుక ఆయాలు సోమలక్ష్మి, బత్తుల వెంకట మల్లమ్మ తల్లులు పాల్గొన్నారు.



# సికిల్ సెల్ అనీమియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు



**వాజేడు, మే 02, (క్రైమ్ మిర్రర్ న్యూస్):** ములుగు జిల్లా డిఎం%ఒ%హెచ్ఓ డాక్టర్ గోపాలరావు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్ ల ఆదేశాలతో వాజేడు మండలంలోని పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల పెద్దగంగారం గ్రామంలో వైద్య సిబ్బంది సికిల్ సెల్ అనీమియా(కొడవలి ఆకారంలో రక్త కణం) వ్యాధి నిర్ధారణ పరీక్షలను శుక్రవారం నిర్వహించారు. అనంతరం హెచ్ఈఓ వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ సికిల్ సెల్ అనీమియా వ్యాధి అనేది ఒక వారసత్వ రక్త రుగ్మత, ఇది రక్త కణాలను కొడవలి ఆకారంలో మార్చడానికి కారణం అవుతుంది, ఇది హిమోగ్లోబిన్ అనే ప్రోటీన్ లోపం వల్ల వస్తుంది, మన శరీరం మొత్తం రక్త ప్రసరణ జరగాలంటే సాధారణంగా రక్త కణం డబుల్ డంబెల్ ఆకారంలో ఉంటుందని, కానీ కొన్ని ప్రతికూల పరిస్థితులు,జన్యు పరమైన మార్పుల వలన కణం యొక్క ఆకారము పూర్తిగా మారిపోయి అర్ధ చంద్రాకారం(కొడవలి) ఆకారంలో తయారవుతుందని, దీనివలన రక్తప్రసరణ సాఫీగా జరగక అడ్డుపడుతూ ఉంటుందని, రక్త శాతం ఎప్పుడు తక్కువగా ఉంటుందని, అలాగే ఎముక మజ్జలో రక్తం తయారవడం(ఉత్పత్తి అవడం) జరగదని, కొడవలి ఆకారంలో ఉండే కణ వ్యాధి వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు ఎంతమందికి ఉన్నాయో తెలుసుకునేందుకు పరీక్షలను నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ తిరుపతి, ఏఎన్ఎం సుమలత, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పెనుగోలు కాలనీ గ్రామంలో వైద్య సర్వే

**వాజేడు, మే 02, (క్రైమ్ మిర్రర్ న్యూస్):** ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్ ల ఆదేశాలతో ఎంపీఓ శ్రీకాంత్, గ్రామపంచాయతీ సెక్రెటరీ ప్రభాకర్, వాజేడు పిహెచ్సి వైద్యాధికారి మధుకర్ ల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వాజేడునాగారం గ్రామపంచాయతీ పరిధిలోని మలేరియా కేసులు నమోదైన పెనుగోలు కాలనీ గ్రామంలో శుక్రవారం ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామంలో వైద్య సర్వే చేసిన అనంతరం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి రోగులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. అనంతరం వైద్యాధికారి మధుకర్ మాట్లాడుతూ ప్రజలు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇంటి చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎండ తీవ్రత వలన వడదెబ్బకు గురికాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ లు వెంకటరమణ, కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ చిన్న వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం రాజేశ్వరి, ఆశా కార్యకర్తలు శాంత కుమారి, లక్ష్మి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో పూర్వ వైభవం తెస్తాం:రుద్రవరం యాదగిరి

**చిట్యాల మండలంలో పలు గ్రామాలలో జెండా టీడీపీ ఆవిష్కరణ**
**బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీ కృషి**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నకిరేకల్ గడ్డపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేస్తామని నకిరేకల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు రుద్రవరం యాదగిరి అన్నారు. శుక్రవారం నాడు చిట్యాల మండలంలోని వట్టిమర్తి,గుమ్మల బావి,వణిపాకల,శివనేనిగూడెం, వెలిమినేడు గ్రామాలలో టిడిపి కార్యకర్తలు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ కూడు,గూడు,గుడ్డ అనే నినాదంపై ఆనాడు పేదవాడి అభ్యున్నతి కోసం నందమూరి తారక రామారావు ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీపేదల పక్షాన నిలబడింది తొమ్మిది నెలల్లో అధికారంలోకి రాగానే భారతదేశంలోని ఎక్కడా లేని విధంగా ఇక్కడ పేదవాడికి రెండు రూపాయలకే కిలో బియ్యం అందించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు అలాగే ఈరోజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతుందని అన్నారు. ముఖ్యంగా పార్టీ ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని మళ్ళీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ప్రతి కార్యకర్త ప్రతి పేదవాడు కోరుకుంటున్నాడని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి పల్లెలో తెలుగుదేశం పార్టీ అభిమానులు ఉన్న నాయకత్వం లోపంతో ఈరోజు బయటకురాని కార్యకర్తలు ఎందరో ఉన్నారు కానీ ఈరోజు ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేస్తాము తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు చిన్న సమస్య వచ్చినా మేము ఉన్నాము అంటూ అండగా నిలబడతామని అన్నారు. రాబోయే రోజుల్లో అధిష్టానం ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన తిరిగి పార్టీని బలోపేతం చేసి వచ్చే ప్రతి స్థానిక ఎన్నికలలో కచ్చితంగా పోటీ చేస్తాం నకిరేకల్ గడ్డపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల పార్టీ అధ్యక్షులు కొంపల్లి అశోక్,జినుకల లింగస్వామి,నార్కెట్ పల్లి అధ్యక్షులు బండారపు శివ, పార్లమెంట్ మాజీ కార్యదర్శి లింగాల యాదయ్య,పార్లమెంట్ ఏసి సెల్ నాయకులు చింత లక్ష్మణ్, మాజీ మండల కార్యదర్శి చింత రాజు,అమరోజు ఉపేందర్,మేడి లింగయ్య నూనె అంజయ్య,వెంకన్న తదితరులు

# అర్హత గల పేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లులను మంజూరు చేయాలి






**అమ్ముకుంటున్నట్లు వస్తున్న వార్తలపై పూర్తిస్థాయి దర్యాప్తు చేయాలి**

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు**

**వాజేడు, మే 02, (క్రైమ్ మిర్రర్ న్యూస్):** అధికార పార్టీ నాయకుల ప్రమేయం లేకుండా అర్హత కలిగిన పేదలకే ఇందిరమ్మ ఇళ్లులను మంజూరు చేయాలని, సంక్షేమ పథకాలను, ఇందిరమ్మ ఇళ్ళను అమ్ముకుంటున్నట్లు వస్తున్న వార్తలపై పూర్తిస్థాయి దర్యాప్తు చేయాలని సిపిఎం పార్టీ వాజేడు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సంతపాకల సెంటర్ నుండి ఎంపీడీఓ కార్యాలయం వరకు శుక్రవారం ర్యాలీ నిర్వహించి ధర్నా చేసి అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీఓ విజయ కి అందజేశారు. అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం సర్వే నిర్వహించి సర్వే చేసిన లిస్టును పక్కనపెట్టి అధికార పార్టీ నాయకుల కనుసన్నలో అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని, ముడుపులు చెల్లించే వాళ్లకు మాత్రమే లిస్టులో పేరు పెడుతున్నట్లు వస్తున్న వార్తలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని, అసలైన పేదలను పక్కకు నెట్టి ఇళ్లు ఉన్న వాళ్లకు, ఆర్థిక బలం ఉన్నవాళ్ళకు అధికార పార్టీ నాయకుల అండదండలతో ఇళ్లులను మంజూరు చేస్తున్నట్లు అనేక పుకార్లు గ్రామాల్లో వ్యాపిస్తున్నాయని, వీటిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి అర్హత కలిగినటువంటి పేదలకు మాత్రమే ఇళ్లు మంజూరు చేయాలని, అలా కాకుండా అధికార పార్టీ చెప్పిన వాళ్లకు మాత్రమే ఇళ్లులు మంజూరు చేస్తే సిపిఎం ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతామని, ప్రజలను సమీకరించి పోరాటం ఉదృతం చేయాల్సి వస్తుందని, అనేక రోజులుగా గ్రామస్థాయిలో అభ్యర్థుల ఎంపిక కోసం సర్వేల మీద సర్వేలు చేసి ఎంపిక విషయానికి వచ్చేసరికి ప్రజాప్రతినిధులు చెప్పారని, అధికార పార్టీ నాయకులు చెప్పారని, దొడ్డి దారిన లీస్టులు ఎంపిక చేస్తున్నారని మండల వ్యాప్తంగా లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారని, ఈ పుకార్లపై పూర్తిస్థాయిలో సర్వే చేసి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని, వ్యక్తుల వారీగా, పార్టీల వారీగా లబ్ధిదారులను చూస్తున్నారని, ఇది ఒక పార్టీకి సంబంధించిన సంక్షేమ పథకం కాదని, ఇది ప్రభుత్వం ఇస్తున్నటువంటి సంక్షేమ పథకమని, ఏ పార్టీలోఉన్న పేదలైన అర్హులవుతారని, కానీ నీ పార్టీ నా పార్టీ అంటూ కాంగ్రెస్ నాయకులు హేళన చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీలో పని చేసే వాళ్లకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఇది ఎంతవరకు సరైందికాదని, జిల్లా స్థాయిలో కొంతమంది అధికారులు వాళ్ళు ప్రతిపాదించిన పేర్లనే పంపాలని గ్రామీణ స్థాయిలో ఒత్తిడి చేస్తున్నారని, ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకంలో మార్చారని, దీనికి అధికారుల సపోర్టు బాగాఉందని, ఇదే పద్ధతిలో లిస్టులు కనుక ఫైనల్ చేస్తే అభ్యర్థుల లిస్టు బయటకు వచ్చాక ప్రత్యక్ష ఆందోళనకు పూనుకుంటామని, స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్న పేదలు ఇంకా సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు చేసుకునే దుర్మార్గపు స్థితికి ప్రభుత్వాలు తీసుకొచ్చాయని, పేదలకు దక్కాల్సినటువంటి సంక్షేమ పథకాలను కూడా ధనవంతులకు కట్టబెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని, ఇకనైనా ప్రభుత్వాలు, అధికారులు మారాలని, ఇలాచేస్తే కమ్యూనిస్టు పార్టీలు చూస్తూ ఊరుకోవని ఆయన హెచ్చరించారు. వస్తున్న పుకార్లను నమ్మకండి ఎంపిడీఓ విజయ వినతి పత్రం ఇచ్చిన అనంతరం స్పందించిన ఎంపీడీఓ విజయ మాట్లాడుతూ పూర్తిస్థాయిలో దర్యాప్తు ఇంకా జరుగుతుందని, ఒకటికి రెండుసార్లు అభ్యర్థుల ఎంపిక కోసం కసరత్తు చేస్తున్నామని, అభ్యంతరాలు వస్తే పరిశీలిస్తామని, అసలైన లబ్ధిదారులకు న్యాయం జరిగేటట్లు చూసేందుకే మేము ప్రయత్నం చేస్తున్నామని, వస్తున్న పుకార్లను నమ్మొద్దని వారు మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు జెజ్జరి దామోదర్, బచ్చల కృష్ణ బాబు, గుగ్గిళ్ళ దేవయ్య, బచ్చుల సౌమ్య, బత్తుల సంతోష్, తోలేం ముత్తయ్య, వేదం రమాదేవి, శాంతకుమారి, టింగ లింగయ్య, పూనెం కృష్ణ బాబు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బైక్ ను ఢీ కొట్టిన డీసీఎం

**ఇద్దరికి తీవ్ర గాయాలు**





**నూతనకల్( క్రైమ్ మిర్రర్):** బైకును డీసీఎం ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం మండల పరిధిలో జరిగింది. స్థానికులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని 365 జాతీయ రహదారి చినసెమిల ఎక్స్ రోడ్ సమీపంలో శుక్రవారం ఎర్రపహాడు నుండి దిర్శనపెల్లి వైపు వెళ్తున్న బైకును సూర్యాపేట నుండి మరిపెడ వైపు వెళ్తున్న డీసీఎం వెనుక నుండి ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ కు ఫోన్ చేసి సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులు దిర్శన పల్లి గ్రామానికి చెందిన బాదావత్ నందు బానోత్ రాజేష్ గా గుర్తించారు.

# పదిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఘన సన్మానం

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్)** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి పదవ తరగతి లొ ఉత్తమ ఫలితాలు సాధించినటువంటి విద్యార్థులకు శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటిన జెట్టి భావన 528, అఖిల్ 525, మాధవి 524, రక్షిత-521, దివ్య-520, మహేష్-515, నజీరుద్దీన్-512, సింధు-510, భవాని-508, దీప్తి-505, ఆరిఫా అంజుమ్-503,శృతి-502,వైశాలి -501 విద్యార్థులను ఘనంగా శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తారని, పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి తరగతి సామర్థ్యాలు అందిస్తున్నామని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు రాబట్టామని, తల్లిదండ్రులు తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాములు సోమయ్య యాస రామ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# సిపిఎం ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ఎనిమిది గంటల పని దినాల కోసం ఎంతో మంది కార్మికులు ప్రాణ త్యాగం చేసిన ఫలితంగా సాధించిన పని గంటలను నేటి పాలకులు యాజమాన్యాలకు అనుకూలంగా చేస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.చిట్యాల మండలం చిన్న కాపర్తి గ్రామంలో శుక్రవారం రాత్రి సిపిఎం ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆవిష్కరించి వీరారెడ్డి మాట్లాడారు. అమెరికా లోని చికాగో నగరంలో జరిగిన రోజుకు ఎనిమిది గంటల పని దినాల మహత్తర పోరాటంలో ఎర్రజెండా పుట్టిన రోజును మేడే 1 గా ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్నదని అన్నారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని ,ఆ నిర్ణయాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు.వారితో పాటు గ్రామ సెంటర్ లో ఏర్పాటు చేసిన సిపిఎం జెండాను ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ఆవిష్కరించి మాట్లాడారు.ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు



అవిశెట్టి శంకరయ్య, తుమ్మల పద్మ, మండల నాయకులు ఐతరాజు నర్సింహా,లడే రాములు, కోనేటి రాములు, ప్రజా నాట్య మండలి జిల్లా కమిటీ సభ్యురాలు విజయ, పార్టీ నాయకులు రూపని ఇద్దయ్య, శిరసు హన్మయ్య, గ్రామ శాఖ కార్యదర్శి వీరమళ్ళ వెంకటేశ్,సహాయ కార్యదర్శి దేశపాక సైదులు, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు పార్వతమ్మ, జయమ్మ, విష్ణుమూర్తి, గణేష్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు. ఉరుమడ్ల గ్రామంలో కూడా మేడే సందర్భంగా డప్పు వాయిద్యాలతో,కోలాట నృత్యాలతో ప్రదర్శన నిర్వహించి ఎర్రజెండా లను ఎగురవేశారు.

# 70 లక్షల మొక్కలు నాటడమే వన మహోత్సవ లక్ష్యం

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**భద్రాద్రి కొత్తగూడెం మే 02** 2025-26 వన మహోత్సవంలో భాగంగా 70 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. శుక్రవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో అన్ని శాఖల అధికారులతో వనమహోత్సవం పై ఐటీడీఏ పీవో రాహుల్ మరియు అటవీశాఖాధికారి కృష్ణ గౌడ్ తో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంచాలని లక్ష్యంతో ప్రభుత్వం ఏటా మొక్కలు పెంచే కార్యక్రమాన్ని చేపడుతుందని, దీనిలో భాగంగా అన్ని శాఖలకు లక్ష్యాలను నిర్దేశించారు. ఈ ఏడాది వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా రైతులకు, ఇంటి ఆవరణ, రహదారుల వెంట, కెనాల్ బండ్ ప్లాంటేషన్ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అత్యధికంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖకు 30 లక్షల మొక్కలు, టీ జి ఎఫ్ డి సి శాఖకు 12 లక్షల మొక్కలు, అటవీశాఖ 10 లక్షలు, సింగరేణి 10 లక్షలు, ఉద్యానవన శాఖ 5.7 లక్షలు, వ్యవసాయ శాఖ 5 లక్షలు, ఇరిగేషన్ 2 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యాలను నిర్దేశించారు. వన మహోత్సవంలో భాగంగా నాటే మొక్కలు ఎక్సైజ్ శాఖ అధికారులు తాటి మరియు ఈత చెట్లను నాటాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు మునగ మొక్కలు, అటవీశాఖ వెదురు మొక్కలు, విద్యాశాఖ అధికారులు అన్ని పాఠశాలల్లో ఔషధ మొక్కలు అయినటువంటి తులసి, కరివేపాకు, ఉసిరి, మునగ మరియు వెలగ మొక్కలను నాటాలన్నారు. ఇరిగేషన్ అధికారులు జిల్లావ్యాప్తంగా ఉన్న కెనాల్ బండ్ ప్లాంటేషన్ లో సుబాబులు మరియు వట్టివేర్లు మొక్కలు నాటాలన్నారు. ఆసక్తి గల రైతులకు అటవీ శాఖ నర్సరీలలో టేకు, ఎర్రచందనం మరియు వెదురు మొక్కలు అందుబాటులో ఉన్నాయని




అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ తెలిపారు. అన్ని శాఖల అధికారులు వారికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించటానికి ఖచ్చితమైన ప్రణాళికను రూపొందించుకోవాలని, వారికి కావలసిన మొక్కలను గ్రామీణ అభివృద్ధి సంస్థ నర్సరీ నుండి తీసుకోవాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటేందుకు స్థలాలు గుర్తింపు, గుంతల త్రవ్వకం చేపట్టాలన్నారు. మొక్కలు నాటడం తో పాటు మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి కిషోర్, ఇరిగేషన్ ఈ ఈ అర్జునరావు, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి తిరుపతయ్య, లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కులగనన తెలంగాణకు రోడ్ మోడల్ గా నిలుస్తుంది..

**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని తీసుకున్న కీలక నిర్ణయం కాంగ్రెస్ వర్గాల్లో ఉత్సాహాన్ని నింపింది. వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో వేదికగా మారింది. శుక్రవారం ఉదయం స్థానిక యువ కాంగ్రెస్ నేత మాజీ కౌన్సిలర్ కోట్ల రవి నేతృత్వంలో కాంగ్రెస్ అది నేత రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలన్న రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి సంకల్పానికి కేంద్రం అనుసరణగా ఈ నిర్ణయం తీసుకుందంటూ ఆయన తెలిపారు ఆయన పిలుపు మేరకు



కార్యకర్తలు నినాదాలు చేశారు.కులగణనను స్వాగతిస్తూ మధ్యాహ్నం వివిధ నాయకుల ఆధ్వర్యంలో కూడా వేడుకలు జరిగాయి. మైనార్టీ నేత బాబా నేతృత్వంలో టపాసులు పేల్చి, మిఠాయిలు పంచిపెట్టి కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ "రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి తీసుకున్న సాహసోపేత నిర్ణయం వలన కేంద్రం వత్తిడి తట్టుకోలేక కులగణనకు అంగీకరించాల్సి వచ్చింది," అని పేర్కొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కోసం మాలలు ఉద్యమించాలి



ప్రముఖ అంబేద్కర్ వాది రేంజర్ల రాజేష్





**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** రాజ్యాంగ పరిరక్షణ కోసం మాలలు ఉద్యమించాలని ప్రముఖ అంబేద్కర్ వాది రేంజర్ల రాజేష్ పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, దండు మల్కాపురం లో జాక్ వైస్ చైర్మన్ చేపూరి నరసింహ అధ్యక్షతన చౌటుప్పల్ డివిజన్ మాలల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రేంజర్ల రాజేష్ మాట్లాడుతూ... మాలలకు అన్ని రంగాలలో తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి మాల, మాల చరిత్ర గురించి తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. మాలలకు న్యాయం జరగాలంటే ఉద్యమాలే శరణమని పేర్కొన్నారు. ప్రతి మాలవ్యక్తి అంబేద్కర్ చరిత్ర చదువుకోవాలని కోరారు. ఎంపైరికల్ డేటా ప్రకారం వర్గీకరణ జరగలేదని, రాజ్యాంగ విరుద్ధంగా జరిగిందని ఆరోపించారు. దక్షణాది రాష్ట్రాలపై బిజెపి కన్ను పడిందని అందుకే మందకృష్ణ పావుగా ఉపయోగించుకొని అధికారంలోకి రావాలని చూస్తుందని ఆరోపించారు. మాల ప్రజాప్రతినిధులు వర్గీకరణ జరిగిన స్పందించకపోవడం శోచనీయమని విమర్శించారు. ఉద్యమాలతోనే మాలలు హక్కులు సాధించుకోవచ్చని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాలల జేఏసీ చైర్మన్ చెరుకు రామచంద్రం. మాల స్టూడెంట్ యూనియన్ మంచాల లింగస్వామి, యాదాద్రి జిల్లా అధ్యక్షుడు కుసంగుల రాజు, నాయకులు కొంగరి నరసింహ, దొంత సత్యం, ఈద శంకరయ్య, మహేశ్వరం కృష్ణయ్య, బొంతల ఓం ప్రకాష్, సంఘం నరసింహ, జువ్వి నరసింహ, ఎన్న మల్ల నాగరాజు , పెరుమళ్ళ రవి, రాపోలు పవన్, కట్ట గాలిబ్, మంచాల నరసింహ, తగరం వెంకటేశం, వల్లమళ్ళ భాస్కర్, సోదరి రమేష్, దొడ్డి గణేష్, కట్ట రత్నయ్య, జువ్వి రఘుపతి, జూవి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏండ్లు గడిచిన దారి దుస్థితి మారలేదు





**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 23వ డివిజన్ బీరప్ప కాలనీ, రోమా కాలానికి వెళ్లే దారి అస్తవ్యస్తంగా మారింది. బడంగ్పేట్ కార్పొరేషన్ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న ఈ కొద్దిపాటి దారిలో మరమ్మతులు లేక రోడ్డు గుంతల మయంగా మారి వాహనదారులు, పాదాచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే దారిలో డ్రైనేజ్ మ్యాన్ హెూల్ నుండి మూడు రోజుల నుండి మురుగు పొంగి రోడ్డుపై పారడంతో రోడంతా మురుగుతో దుర్గందభరితంగా తయారైంది. దీంతో ఈ దారిగుండే ప్రయాణించే వాహనదారులు, పాదచారులు దుర్గంధపు వాసనతో అవస్థలు భరిస్తూ ప్రయాణం సాగిస్తున్నారు.

# కార్మికుల పక్షాన పోరాడేది ఎర్ర జెండానే : సురిగి చలపతి

ఏలగలగూడెంలో మేడే వేడుకలు

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** కార్మికుల పక్షాన నిలబడేది ఏకైక పార్టీ సీపీఐ అని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, ఏలగలగూడెం మాజీ సర్పంచ్ సురిగి చలపతి అన్నారు.. ఎలగలగూడెం గ్రామంలో ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి అరుణ పథకాని ఎగురవేశారు..అనంతరం తీర్పాటి కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.భూమి కోసం భుక్తికోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం తెలంగాణలో జరిగిన నైజం రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించిందని గుర్తుకు తెచ్చారు..పార్టీని బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు..అనంతరం గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.మండల కార్యవర్గ సభ్యులు ఈధులకంటి కైలాష్,టి కృష్ణయ్య,వెంకన్న,బక్క నరసింహ,గోపగాని సైదులు,కట్కూరి లింగస్వామి,రామచంద్రం, విజయ్, పాల్గొన్నారు..



# నీట్ ఎగ్జామ్స్ సెంటర్లను పరిశీలించిన బడంగ్పేట్ కమిషనర్




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ ఆదేశానుసారం బాలాపూర్ మండల పరిధిలోని ప్రభుత్వం జడ్పీహెచ్ఎస్ లో నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ ఎంట్రెన్స్ టెస్ట్ (నీట్)ను పకడ్బందీగా, నిర్వహించడానికి మరియు మౌలిక సదుపాయాల లో భాగంగా త్రాగునీరు లైటింగ్ ఫ్యాన్స్ ఫిట్టింగ్స్ ఎయిర్ కూలర్స్ పారిశుద్ధ్య పనులను బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి కార్యాలయ మేనేజర్ నాగేశ్వరరావు తో కలిసి పర్యవేక్షించడం జరిగింది.

# తెరసం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకరణ కార్యక్రమం.

**కామారెడ్డి క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి పట్టణంలో గల విజన్ కళాశాలలో శుక్రవారం తెలంగాణ రచయితల సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులుగా రుద్రంగి రమేష్ సుప్పని సత్యనారాయణ లు ప్రమాణస్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెరసం డాక్టర్ వి.శంకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెరసం లక్ష్యాలను,ఆశయాలను త్రికరణ శుద్ధిగా ముందుకు తీసుకుపోవాలని అన్నారు.మనిషిని మానవీయం వైపు నడిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.కవులు చేయాల్సిన కర్తవ్యాన్ని తన సందేశం ద్వారా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కవులు సిరిగాదె శంకర్,తగిరించ నర్సింహారెడ్డి,చలపతి విశ్వకర్మ,వడ్ల రమేష్,పెరుమల కైలాస్,ఓరం సంతోష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుడు సమాజ శిల్పి

గండిపేట్(క్రైం మిర్రర్): బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ శారదాధామంలో శ్రీ సరస్వతీ శిశు మందదిరంలో సేవలు అందిస్తున్న నూతన ఉపాధ్యాయుల శిక్షణ శిబిరం శుక్రవారం ప్రారంభమైంది. విద్యాభారతీ దక్షిణ మధ్య క్షేత్ర అధ్యక్షులు, విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ చామర్తి ఉమామహేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభారతి దేశవ్యాప్తంగా 12,000 శిశు మందిరాలతో పాటు మారుమూల అటవీ ప్రాంతంలో ఏకోపాధ్యాయ పాఠశాలలు, గిరిజన ప్రాంతంలో వనవాసీ ఉచిత ఆవాస విద్యాలయాలు, సామాజికంగా వెనుకబడిన బస్తీలలో, మారుమూల ప్రాంతంలో శ్రీ సరస్వతీ బాల సంస్కార కేంద్రంలునిర్వహిస్తూ, ప్రపంచంలోనే విద్యారంగంలో సమాజ సహకారంతో నిర్వహించబడుతుందన్నారు. విద్యారంగంలో తరగతి గదిలోని విద్యార్థులను ఒక కార్యప్రాణాళిక ప్రకారం తయారు చేసేవాడు ఉపాధ్యాయుడు అన్నారు. ఉపాధ్యాయుడు బోధన విషయంలోను, బోధనేతర విషయంలోనూ కూడా చక్కటి అవగాహన కలిగి ఉండాలన్నారు. కేవలం పుస్తకాలలోని విషయాలను మాత్రమే కాకుండా తన తరగతి గదిలోని విద్యార్థులకు సామాజిక అవగాహన, వర్తమాన విషయాలు అందిస్తూ విద్యార్థులను రేపటి తరానికి అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలన్నారు. సమాజాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దడంలో



ఉపాధ్యాయుల పాత్ర కాలకమైందన్నారు. ఉపాధ్యాయులు జాతి నిర్మాత, ఉపాధ్యాయుడు తన తరగతి గదిలోని విద్యార్థులకు చక్కటి దిశనిర్ధేశం చేయాలన్నారు. ఉపాధ్యాయులది కీలక పాత్ర అని వృత్తి శ్రేష్టమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతీ విద్యాపీఠం ప్రాంత సంఘటనా కార్యదర్శి పతకమూరి శ్రీనివాస్‌రావు, ప్రాంత కార్యదర్శి ముక్కాల సీతారాములు, ప్రాంత అధ్యక్షులు తిరుపతిరావు, ప్రాంత అకాడమిక్ ఇన్‌చార్జీ కష్ణమాచార్యులు, శ్రీ సరస్వతీ విద్యాపీఠం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు పరమానంద బన్సల్, విభాగ్ కార్యదర్శి విరివింటి రవీంద్రశర్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలి



క్రైమ్ మిర్రర్,మంగపేట: ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమ మండల ఇంచార్జి గుమ్మడి సోమయ్య అన్నారు.మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా గుమ్మడి సోమయ్య హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బీ,ఆర్,అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించారనిదన్నారు. జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో వాడ వాడనా పల్లె పల్లెనా బలంగా తీసుకెళ్ళాల్సిన అసవరం ఉందని జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం విధానాలను రూపొందిస్తూ రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు.బీసి కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు.పల్లె పల్లెనా జై భీమ్ జై బాపు జై సంవిదాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించి ప్రతి గ్రామంలో పార్టీ గద్దెలు నిర్మించి జెండా పండుగ చేయాలని అన్నారు. సీనియర్,జూనియర్ బేధం లేకుండా క్రమశిక్షణతో కలిసికట్టుగా ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు వివరించి ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు,యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి టాపర్ ను అభినందించిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

బాన్సువాడ క్రైమ్ మిర్రర్: కామారెడ్డి జిల్లా బాన్సువాడలోని వాసవీ హైస్కూల్ లో 10వ తరగతి పూర్తి చేసిన సహస్ర ఎస్ఎస్సి 2025 ఫలితాలలో 600 మార్కులకు 576 మార్కులు సాధించి బాన్సువాడ డివిజన్ టాపర్ గా నిలిచినందుకు తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డి సహస్ర ను శుక్రవారం ఘనంగా సన్మానించారు.బాన్సువాడ డివిజన్ టాపర్ నిలవడం వాసవి స్కూల్ కు మరియు సహస్ర తల్లిదండ్రులు కు గర్వకారణం అని పోచారం శ్రీనివాస రెడ్డి సహస్ర ను అభినందించారు.సహస్ర విజయాన్ని హర్షిస్తు వాసవీ హైస్కూల్ యాజమాన్యం సహస్ర కు రూ.11,000 వెల బహుమతి ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల స్కూల్ యజమాన్యం మోటమర్రి నాగరాజు,రామకృష్ణ వాసవి స్కూల్ కరస్పాండెంట్ పి.విజయ్ కుమార్,ప్రిన్సిపాల్ బి.లక్ష్మీ శ్వేత ఉపాధ్యాయులు జలీల్,శ్రీనివాస్ నాగరాజు,సహస్ర తల్లి తండ్రులు నరసింహులు,రేఖ తదితరులు పాల్గొన్నారు.



## హైదర్‌గూడలో బీజేపీ ఆధ్వర్యంలో నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం



గండిపేట్(క్రైం మిర్రర్): జన గణనతో పాటు కుల గణనకు కేంద్ర క్యాబినెటగ్ ఆమోదించినందుకు బీజేపీ నాయకులు శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అత్తాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు సులిగే వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రతాప్‌రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి కొమురయ్య, రాచూరి రాజశేఖర్, జయానంద్‌రెడ్డి, కిరణ్, విజయ్‌కుమార్, నల్లింగ్ రమేష్, జి.రాజు, శ్రీనివాస్‌రెడ్డి, ఆర్.జగన్, పి.వెంకట్‌రెడ్డి, శశికాంత్‌శర్మ, అనురాధ, ఉమా, స్వప్న, శ్రీకాంత్‌చారి, విశాల్, బాలకృష్ణ, ముఖేష్, రాము, విజయ, స్వామి, భరత్, శివ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి ఫలితాల్లో సత్తాచాటిన నార్సింగి జెడ్‌పీహెచ్‌ఎస్ విద్యార్థి కృష్ణరాయ్



గండిపేట్(క్రైం మిర్రర్): విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని గండిపేట మండల ఎంఈవో అన్నారు. నార్సింగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న కృష్ణ రాయ్ 10వ తరగతి ఫలితాల్లో గండిపేట మండలంలో టాపర్‌గా నిలవడంతో పాటు జిల్లాలో 19వ స్థానంలో నిలిచాడన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం విద్యార్థిని అభినందించి సన్మానించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్ధేశించుకోని వాటిని సాధించేందుకు నిరంతరం కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఇచ్చిన విద్యాజ్యోతి పథకం ఏమైంది ముఖ్యమంత్రి సారూ...

**బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు**



గండిపేట్(క్రైం మిర్రర్): తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరీక్షలు అయిపోయినా ఫలితాలు వచ్చినవి మరి విద్యార్థులకు ఇస్తామన్న విద్య జ్యోతి పథకం ఎక్కడ అని ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. గతంలో ఎలక్షన్ ప్రచారంలో భాగంగా 11వ డిక్లరేషన్ విద్యజ్యోతి పథకం ప్రకటించిన విషయం అందరికి తెలిసిందే కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్న ఈ పథకం మాత్రం ఇంత వరకు జాడ లేదన్నారు. ప్రతి ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 10వ తరగతి అయితే 10 వేలు, డిగ్రీ పాస్ అయితే 25 వేలు, పీజీ పాస్ అయితే 10 రూపాయలు, ఎంఫిల్, పీహెచ్‌డీ పాస్ అయితే 50 లక్షలు ఇస్తామని ప్రకటన చేశారన్నారు. ఇంత వరకు పథకం గురించి ఎలక్షన్ ప్రచారం తర్వాత ఎక్కడ పథకం గురించి ప్రస్తావన రాలేదన్నారు. ఇప్పటికైనా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఇస్తామన్న డబ్బులు తక్షణమే ఇవ్వాలని, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు కూడా విడుదల చేయాలని ముఖ్యమంత్రిని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బీజేపీ మండల అధ్యక్షుడు పెంబల్ల జానయ్య



మునుగోడు క్రైమ్ మిర్రర్: భారతీయ జనతా పార్టీ మునుగోడు మండల అధ్యక్షుడిగా మండల పరిధిలోనీ చోల్లేడు గ్రామానికి చెందిన పెంబల్ల జానయ్య రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు..ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు..

# జన ఔషధక్ కేంద్రాల ద్వారా సామాన్య ప్రజలకు ఉపయోగం: ఈటల

**గోపు ఆధ్వర్యంలో చేసిన జన ఔషధక్ కేంద్రాన్ని ప్రారంభించిన ఈటల**



**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** ప్రధానమంత్రి భారతీయ జన్ ఔషధీ కేంద్రాన్ని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటే ల రాజేందర్, మాజీ డిజిపి డాక్టర్ సిఎన్ గోపినాథ్ రెడ్డి, బిజెపి డిస్టిక్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ గోపు రమణారెడ్డి ఏర్పాటుచేసిన జన్ ఔషధీ కేంద్రం ఏర్పాటు చేయటం వల్ల బీద,బడుగు, బలహీన వర్గాల వారికి ఎంతో ఉపయోగమని మార్కెట్ ధరల కన్నా 50 నుండి 90% తక్కువ ధరలకే నాణ్యత కలిగిన మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కేంద్రంలో దాదాపు 2500 పైగా అనేక రకమైన జబ్బులకు వివిధ రకములైన మందులు అందుబాటులో ఉన్నాయని మహిళలు వాడుకునే సానిటరీ ఫ్యాట్స్ కూడా రూపాయి కు ఒక ప్యాడ్ అందుబాటులోకి వచ్చినాయి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 45 కోట్ల సానిటరీ ఫ్యాట్స్ వివిధ రకాల జన ఔషధీ కేంద్రాల ద్వారా సరఫరా చేస్తుందని అన్నారు. ఈ కేంద్రాలలో అనేక రకమైన పౌడర్సు, ఆయింట్మెంట్స్ ఇంజక్షన్స్ సర్జికల్ డిస్పోజబుల్ అందుబాటులో ఉన్నాయని అన్నారు. మాజీ డిజిపి గోపినాథ్ రెడ్డి మాట్లాడుతూ గోపు రమణారెడ్డిని, గోపు లక్ష్మీ ని అభినందించారు. వీరు ఇప్పటికి అనేక జన్ ఔషధీ కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నారని గోపు లక్ష్మి, గోపురమన రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి పార్టీ భారతీయ జనతా పార్టీ నాయకులు పీఎం జన్ ఔషధీ సమస్త సభ్యులు ఇతర అనేకమంది అభిమానులు పాల్గొని ఈటల రాజేందర్ని కలిసి ఈ కార్యక్రమానికి వచ్చినందుకు అభినందనలు తెలిపారు.

# చంపల్లి కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ ను ప్రారంభించిన : తుమ్మల



భూదాన్ పోచం పల్లి మున్సిపాలిటీగా ఏర్పడడం యునెస్కో వారిచే హెరిటేజ్ గ్రామంగా గుర్తింపు తెచ్చుకోవడం ఈ ప్రాంతం నేతన్న నెలవుగా మారిందన్నారు.దఉత్పత్తులు మార్కెటింగ్ చేపించేందుకు ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేపిస్తామన్నారు. పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... రైతులకు రుణాలు అందించేటప్పుడు బంధువులుగా చూస్తూ సొంత సంస్థగా నడిపించినప్పుడే సహకార సంఘాలు బలపడతాయన్నారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చేనేత సంఘాలన్నీ కలిసి ఐక్యతతో నిలబడడం అభివృద్ధికి చిహ్నం అన్నారు.కొండ లక్ష్మణ్ బాపూజీ పేరిట నెలకొల్పిన అవార్డ్స్ కొనసాగిస్తామన్నారు ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి పరుస్తామన్నారు. రాష్ట్ర చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయర్ గారు మాట్లాడుతూ... పొదుపు పథకాలన్నీ అమల్లోకి తెస్తామన్నారు ఆర్డీలు కట్టిస్తా మన్నారు. ప్రతి చేనేత కార్మికుడికి 18 వేలు అనుబంధ కార్మికుడికి 6 వేలు జమ చేసే పద్ధతి వచ్చే నెల నుండి అమల్లోకి వస్తుందన్నారు. చేనేత వస్త్రాలైన బెడ్షీట్లు, టవల్స్, లుంగీలు మార్కెటింగ్ చేసేందుకు ప్రోత్సాహకరంగా షో రూమ్లను ఏర్పాటుచేసి విక్రయానికి చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా టెక్స్టైల్స్ డిప్లమా కోర్సులో 60 మంది అభ్యసిస్తున్నారని తెలియజేశారు. గతంలో 57 సంవత్సరంల వారికే బీమావర్తించేదని, ప్రస్తుత ప్రభుత్వం వయసుతో నిమిత్తం లేకుండా వృద్ధులైన వారికి ఐదు లక్షల బీమా ను వర్తింప చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తడక వెంకటేశం, రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు మురళి మదన్ గోపాల్ స్వామి, భువనగిరి మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు, ఆర్డీవో శేఖర్ రెడ్డి,చేనేత కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన ప్రతి గింజకు నష్టపరిహారం..!

బడికెల యాదయ్య, వెంకట్ రెడ్డి, చిలకమర్రి రవీందర్ రెడ్డిలను తదితరులను కలిసి పంట నష్టానికి గల కారణాలను రైతుల నుండి అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టితో ప్రతి రైతు యొక్క నష్టపోయిన పంట నష్టాన్ని అంచనా వేయాలని వ్యవసాయ శాఖ ఏడి రాజారత్నం, ఏఈ నిశాంత్ కుమార్ తదితరులను ఆదేశించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఆరుగాలం కష్టించి రైతు సాగు చేసి, పండించిన పంట చేతికి వచ్చే దశలో అకాల వర్షం వడగండ్ల వాన వలన రైతులు నష్టపోయి బాధపడుతున్నారని, నష్టపోయిన ప్రతి గింజకు నష్టపరిహారం అందించేలా కృషి చేస్తానని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు కారణంగా పంటలు నష్టపోవడం జరిగిందని ఇలాంటి సమయంలో రైతాంగాన్ని మానవత దృక్పథం కోణంలో ఆదుకునేందుకు సిద్ధంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, షాద్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్,నేతలు అగ్గనూర్ బస్వ%శీ% ,రాజేందర్ రెడ్డి,ఇబ్రహీం,శ్రీశైలం గౌడ్, రాయికల్ శ్రీనివాస్, నవీన్,అందే మోహన్ ముదిరాజ్,రవీందర్ రెడ్డి, నర్సింమా రెడ్డి, మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్,అనిల్,తదితరులు పాల్గొన్నారు.



# భారత తైక్వాండో ఛాంపియన్ అబ్దుల్ ఖలీల్‌ను కలిసిన ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆఫ్ బీజేఎంసీ సభ్యులు



**గండిపేట్(క్రైం మిర్రర్):** ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆఫ్ బీజేఎంసీ సభ్యులు శుక్రవారం మేడే సందర్భంగా భారత తైక్వాండో ఛాంపియన్ అబ్దుల్ ఖలీల్‌ను కలిశారు. నార్సింగిలోని వారి నివాసంలో సభ్యులు వినయ్‌రెడ్డి, నదీమ్, నరేందర్‌బాబు, రాధాకృష్ణలు కలిసి ఏప్రిల్ 12,13 తేదీల్లో మాంచెస్టర్ యూకేఈలో జరిగిన బ్రిటిష్ ఓపెన్ తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో ఒక బంగారు పతకం, రెండు రజతాలు, ఒక కాంస్య పథకాలు, ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్స్ ట్రోఫీని సాధించిందనందుకు అభినందనలు తెలిపి సత్కరించారు. తైక్వాండోలో 11 సార్లు గిన్నిస్ వరల్డ్ రికార్స్ హెూల్డర్ అని అన్నారు. యూఎస్ఏ, యూకే, కొరియా, మలేషియా నుంచి 10 సార్లు అంతర్జాతీయ తైక్వాండో ఛాంపియన్‌గా నిలిచాడన్నారు. ఆగస్టు 2023లో కౌలాంపూర్ మలేషియాలో బంగారు పతకాలు సాధించారన్నారు. ఆయన ఛాంపియన్‌షిప్‌లతో పాటు అనేక ఇతర దేశీయ, అంతర్జాతీయ పోటీలలో ఎన్నో అవార్డులు, పతకాలు సాధించారన్నారు. రాబోయే ఒలంపిక్స్‌లో అబ్దుల్ ఖలీల్ బంగారు పతకాన్ని, మరిన్ని ఛాంపియన్‌షిప్‌లు గెలుచుకోవాలని ఆకాంక్షించారు.

# ఖాజా మొయినుద్దీన్ ఇంట్లో ఏసీబీ రైడ్స్

**గండిపేట్(క్రైం మిర్రర్):** కోకాపేట్ మూవీ టవర్స్‌లో ఖాజా మొయినుద్దీన్ ఇంట్లో ఏసీబీ రైడ్స్ జరిగాయి. గత ప్రభుత్వంలో గొర్రెల పంపిణీలో కీలక పాత్ర పోషించిన శాఖ అధికారి ఖాజా మోహియుద్దీన్ ఇంట్లో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఇదిలా ఉండగా ఆయన కొన్ని రోజుల క్రితం దుబాయ్ పారిపోయాడు. ఆయన వచ్చాడని పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందడంతో అధికారులు గురువారం రాత్రి ఆయన ఇంట్లో సోదారులు నిర్వహించారు. ఈ సందర్భంగా కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తుంది.

